




# కరపత్రం

SINCE 2014

గురువారం జూన్ 25, 2026 | సంపుటి : 2 | సంచిక : 253 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4




### తుంగభద్ర, ఆర్డీఎస్‌లపై

## సిఎం రేవంత్ సమీక్ష

- పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన అధికారులు
- సమీక్షలో పాల్గొన్న మంత్రులు, అధికారులు

**హైదరాబాద్,జూన్24 :**
జలసౌధలో తుంగభద్ర ప్రాజెక్టు, ఆర్డీఎస్, అంతర్రాష్ట్ర నదీ జల వివాదాలపైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షించారు. ఇటీవల కర్నాటక వివిధ ప్రాజెక్టును కడుతున్నట్లు వస్తున్న ఆరోపణల నేపథ్యంలో తుంగభద్ర జలాల్లో మన వాటా విషయంలో వెనక్కి తగ్గేది లేదని ప్రభుత్వం తేల్చి చెప్పింది. ఈ క్రమంలో సిఎం దీనిపై సమీక్షించారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణా రావు, ఎంపీ మల్లు రవి, ప్రభుత్వ సలహాదారు జితేందర్ రెడ్డి, నీటిపారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్,ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్, సీఎంఓ కార్యదర్శి మాణిక్ రాజ్, ఇరిగేషన్ సెక్రెటరీ శ్రీధర్, ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులు సమీక్షలో పాల్గొన్నారు. తుంగభద్ర పైన నీటిపారుదల శాఖ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు..రాజోలిబండ డైవర్షన్ స్కీమ్ (ఆర్డీఎస్) ఎగువన కర్ణాటక చేపడుతున్న కురిడి ఎత్తిపోతల పథకం చిక్కాల పర్వి, చిక్కాలమంచి బ్యారేజీలు పూర్తయితే ఆర్డీఎస్‌కు రావాల్సిన ప్రవాహాలు తీవ్రంగా తగ్గిపోతాయన్న ఆందోళన నెలకొంది. రాయచూర్ జిల్లాలో 2 టీఎంసీల నీటిని తరలించే కురిడి ఎత్తిపోతల పథకాన్ని రూ.85 కోట్లతో కర్ణాటక అక్రమంగా నిర్మిస్తున్నట్లు తెలుస్తోంది. సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ), కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు (కేఆర్ఎంబీ), తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల అనుమతులు లేకుండానే కర్ణాటక తుంగభద్రపై ఇష్టారాజ్యంగా ప్రాజెక్టులు నిర్మిస్తుందన్న ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికే ఆర్డీఎస్ చివరి ఆయకట్టు రైతులకు సాగునీరు సరిగా అందని పరిస్థితి ఉంది. కర్ణాటక తనకు కేటాయించిన పరిమితులను దాటి అదనపు సాగు చేస్తోంది. ఆర్డీఎస్‌లో కర్ణాటక వాటా1.2 టిఎంసి మాత్రమే. కాని సగటున 5 టీఎంసీల నీటిని వినియోగిస్తున్నట్లు గణాంకాలు తెలియజేస్తున్నాయి. కర్ణాటక అక్రమ ప్రాజెక్టుల ప్రభావం కేవలం ఆర్డీఎస్, తుమ్మిళ్ల, భీమా ప్రాజెక్టులకే పరిమితం కాదు.

మిగతాది 2లో

## బిఆర్ఎస్ నేతల మాటలు నమ్మితే అధోగతే

- ఇచ్చిన హామీలు అమలు చేస్తూ పోతున్నాం
- ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి కుటుంబానికి సంక్షేమం
- మీడియా సమావేశంలో మంత్రులు భట్టి, తుమ్మల



**ఖమ్మం,జూన్24 :**
కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమ ప్రభుత్వమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చారని విమర్శించారు. ఆనాడు జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరమ్మ హయాంలో నిర్మించిన ప్రాజెక్టులు నేటికీ చెక్కుచెదరలేదని గుర్తుచేశారు.బుధవారం వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రైతు ఆశీర్వాద సభ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు పది సంవత్సరాలలోనే కుంగిపోయిందని భట్టి విమర్శించారు. కేసీఆర్ చేసిన అప్పులను కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీతో చెల్లిస్తోందన్నారు. తండ్రి, కొడుకు, అల్లుడు, కూతురు మాయమాటలతో రాష్ట్రంలో తిరుగుతున్నారని.. ప్రజలు నమ్మవద్దన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రెండున్నర సంవత్సరాల కాలంలో ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చుతూ వచ్చామని తెలిపారు. కోటి పది లక్షల కుటుంబాలకు ఉచితంగా సన్నబియ్యం అందిస్తున్నామని ఉపముఖ్యమంత్రి తెలిపారు. ప్రతి కుటుంబానికి 10 లక్షల రూపాయల ఆరోగ్య బీమా ఇస్తున్నామన్నారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, నిరుపేదలకు 22 వేలకోట్ల రూపాయలతో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించామని చెప్పారు. రైతు రుణమాఫీ, రైతుభరోసా కింద వేలకోట్ల రూపాయలు చెల్లించామని తెలిపారు. మహిళల ఉచిత బస్సుకు 13వేల కోట్ల రూపాయలు చెల్లించామన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ప్రవేశపెట్టిన 'సర్' ప్రమాదకరమైందని అన్నారు. బూత్ లెవల్ ఏజెంట్లు ఓటు హక్కుపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఓటు హక్కు ఎంతో విలువైనదన్నారు. పోలింగ్ సిబ్బందికి సమగ్రమైన సమాచారం అందించాలన్నారు. జూన్ 30వ తేదీన మధిర నియోజకవర్గం చింతకాని మండలం జగన్నాధపురంలో జరిగే రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. రెండున్నర సంవత్సరాల కాలంలో రైతు భరోసాకు 36 వేల కోట్ల రూపాయలు అందించిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానిది అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రైతులు పండించిన వరి, మొక్కజొన్న పంటలకు గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రైతులకు అవసరమైన ఎరువులను అందించామని చెప్పారు. ఈ నెల 30వ తేదీన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో జరిగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయాలన్నారు. రైతులను ఆదుకోవడంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విమర్శించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాలోత్ రాందాసు నాయక్, రాష్ట్ర కళల సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు నూత సత్యనారాయణ, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు.



## రేణుక ఎల్లమ్మ ఆలయ బ్రహ్మోత్సవాలు

» ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి

**నల్లగొండ,జూన్24 :**
శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని రాష్ట్ర రోడ్లు, రవాణా శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆకాంక్షించారు. నల్లగొండ జిల్లా కనగల్ మండలం ధర్వేశిపురంలో బుధవారం ఆలయ బ్రహ్మోత్సవాల్లో మంత్రి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

2లో..

## రేవంత్‌రెడ్డి రెగ్యులర్ సీఎం కాదు

» కెసిఆర్ రావాలని ప్రజలు కోరుకుంటున్నారు
» కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ఆగమైన రాష్ట్రం
» జిల్లా ప్రాజెక్టులపై మంత్రుల నిర్లక్ష్యం
» సత్తుపల్లి పర్యటనలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెసిఆర్



**ఖమ్మం,జూన్24 :**
రేవంత్‌రెడ్డి రెగ్యులర్ సీఎం కాదని.. రెన్యువల్ సీఎం అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు సెటైర్లు వేశారు.

మిగతాది 2లో

## తుంగభద్ర జలాల్లో తెలంగాణకు అన్యాయం

- కర్నాటక అక్రమ ప్రాజెక్టులతో పాలమూరు ఎడారి
- ఆర్డీఎస్, తుమ్మిళ్ల, భీమా ప్రాజెక్టుల ప్రయోజనాలు కాపాడాలి
- నీటి వాటాల కోసమే తెలంగాణ పోరాడి గెలిచింది
- కర్నాటక దురాగతాలను అడ్డుకోకుంటే మళ్లీ పోరాటం తప్పదు
- సిఎం రేవంత్‌కు హరీష్ రావు బహిరంగ లేఖ



2లో..

**హైదరాబాద్,జూన్24 :**
తుంగభద్ర జలాల్లో తెలంగాణ హక్కులను తాకట్టు పెట్టే కుట్రలను తక్షణమే విరమించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాజీ మంత్రి టి. హరీశ్ రావు స్పష్టం చేశారు. తుంగభద్రపై కర్ణాటక అక్రమ ప్రాజెక్టులను అడ్డుకుని ఆర్డీఎస్, తుమ్మిళ్ల, భీమా ప్రాజెక్టుల ప్రయోజనాలను కాపాడాలని సీఎంకు ఆయన సూచించారు. ఈ మేరకు బుధవారం సీఎం రేవంత్ రెడ్డికి రాసిన లేఖను హరీశ్ రావు విడుదల చేశారు. 'సమైక్య పాలనలో తెలంగాణకు జరిగిన అతిపెద్ద అన్యాయాల్లో నీళ్ల దోపిడీ ఒకటన్నారు. కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు రావాల్సిన వాటాను దశాబ్దాల పాటు దోచుకోవడంతో లక్షల ఎకరాలు బీడు భూములుగా మారాయి. ఆ అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం. రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం గోదావరి, కృష్ణా జలాలను తెలంగాణ భూములకు మళ్లించి కరవును పారద్రోలి, పాలమూరు వంటి వలసల జిల్లాలను పచ్చని పంటలతో కళకళలాడేలా చేసిందన్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ జల హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యతను విస్మరించి, రాష్ట్ర ప్రయోజనా లను పక్క రాష్ట్రాల వద్ద తాకట్టు పెట్టే ప్రమాదకరమైన విధానాలను అవలంబిస్తోంది. నదుల అనుసంధానం పేరుతో గోదావరి జలాలను తమ రాష్ట్రానికి మళ్లించే ప్రయత్నం చేస్తున్న ఆంధ్రప్రదేశ్‌కు పూర్తి సహకారం అందిస్తున్న మీరు, ఇప్పుడు తుంగభద్రపై కర్ణాటక ప్రభుత్వం చేపడుతున్న అక్రమ ప్రాజెక్టుల విషయంలో కూడా అదే ద్రోహ బుద్ధితో వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు.

## రైతుబంధు విషయంలో మరోసారి దగా



» కుసుమ్ పథకంలో వేయికోట్ల మోసం
» సిఎం రేవంత్ తీరుపై మండిపడ్డ జగదీశ్ రెడ్డి

**హైదరాబాద్,జూన్24**
రైతుబంధు విషయంలో మరోసారి మోసం చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉన్నారని బీఆర్ఎస్ నాయకుడు, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ఆరోపించారు. బుధవారం ఆయన తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహారంపై విరుచుకుపడ్డారు. వానా కాలం రైతుబంధు వేస్తామని కొత్త డ్రామా మొదలుపెట్టారని విమర్శించారు. యాసంగి మీ తాత ఇస్తాడా? అంటూ చురకలు అంటించారు.

మిగతాద్ది 2 లో



## తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే మహోత్సవం బోనాల పండుగ

- గతంలో ఒకే కార్పోరేషన్ పరిధిలో ఆషాఢ బోనాలు
- ఈ యేడు మూడు కార్పోరేషన్ల పరిధిలో నిర్వహణ
- అన్ని శాఖలు సమన్వయంతో బోనాలను విజయవంతం చేయాలి
- భక్తులకు సౌకర్యాల కల్పనతో పటిష్ట చర్యలు చేపట్టాలి
- ఆషాఢమాస బోనాల సమన్వయ సమావేశంలో మంత్రి కొండా సురేఖ
- బోనాల ఉత్సవాల నిర్వహణకు రూ. 20 కోట్లు కేటాయింపు

మిగతాది 2లో

## బాల్క సుమన్‌కు హైకోర్టులో ఊరట

» షరతులతో కూడా బెయిల్ మంజూరు



**హైదరాబాద్,జూన్24 :**
సింగరేణి సంస్థ మరియు దాని యాజమాన్యంపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన కేసులో బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌కు తెలంగాణ హైకోర్టు ఊరటనిచ్చింది.

# తుంగభద్ర జలాల్లో తెలంగాణకు అన్యాయం

మొదటిపేజీ తరువాయి
పాలమూరు బిడ్డనని చెప్పుకునే మీరు, అదే ప్రాంతంలోని రైతాంగం భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. తుంగభద్రపై కర్ణాటక నిర్మిస్తున్న కురిడి , చిక్కాలపర్వి, చిక్కాలమంచి బ్రిడ్జ్-కమ్-బరాజ్‌లకు మీ ప్రభుత్వం సమ్మతి తెలిపిందా? 2025 జులై 18న కొడంగల్ లిఫ్ట్‌కు కర్ణాటక ఎన్వోసీ ఇవ్వడం వెనుక జరిగిన మతలబు ఏమిటి? ఏడాది కాలంగా కర్ణాటక అక్రమ నిర్మాణాలపై అభ్యంతరం చెప్పలేదంటే పరోక్షంగా వాటికి మీరు అనుమతించినట్లేనా? తెలంగాణ నీటిని కర్ణాటకకు తాకట్టు పెట్టే అధికారం మీకు ఎవరు ఇచ్చారని నిలదీసారు. రాజోలిబండ డైవర్షన్ స్కీమ్ (ఆర్డీఎస్) ఎగువన కర్ణాటక చేపడుతున్న కురిడి ఎత్తిపోతల పథకం చిక్కాల పర్వి, చిక్కాలమంచి బ్యారేజీలు పూర్తయితే ఆర్డీఎస్‌కు రావాల్సిన ప్రవాహాలు తీవ్రంగా తగ్గిపోతాయన్న విషయం మీకు తెలియదా? రాయచూర్ జిల్లాలో 2 టీఎంసీల నీటిని తరలించే కురిడి ఎత్తిపోతల పథకాన్ని రూ.85 కోట్లతో కర్ణాటక అక్రమంగా నిర్మిస్తున్నంటే ఎందుకు అడ్డుకోవడం లేదు? ఇప్పటికే ఈ ప్రాజెక్టు ఇన్టేక్ నిర్మాణాలు 60 శాతం వరకు పూర్తి అయితే మీరు, మీ ప్రభుత్వం మొద్దు నిద్ర పోతున్నదా? ఈ అక్రమ ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ కనీసం ఒక్క లేఖ కూడా ఎందుకు రాయలేదని నిలదీసారు. సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ), కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు (కేఆర్ఎంబీ), తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల అనుమతులు లేకుండానే కర్ణాటక తుంగభద్రపై ఇష్టారాజ్యంగా ప్రాజెక్టులు నిర్మిస్తుంటే మీరు, మీ ప్రభుత్వం ఎందుకు అడ్డుకోవడం లేదన్నారు. కర్ణాటక తనకు కేటాయించిన పరిమితులను దాటి అదనపు సాగు చేస్తోంది. ఆర్డీఎస్‌లో కర్ణాటక వాటా 1.2 టిఎంసి మాత్రమే. కాని సగటున 5 టీఎంసీల నీటిని వినియోగిస్తున్నట్లు గణాంకాలు తెలియజేస్తున్నాయి. ప్రస్తుతం రాజోలిబండ ఆనకట్టకు 100 మీటర్ల ఎగువన అక్రమంగా కర్ణాటక నిర్మిస్తున్న కురిడి లిఫ్ట్, చిక్కాల పర్వి, చిక్కాలమంచి బ్యారేజీలు పూర్తయితే తెలంగాణ వాటా మరింత తగ్గిపోతుంది. ఆర్డీఎస్ పూర్తిగా నిర్వీర్యమయ్యే ప్రమాదం ఏర్పడుతుంది. ఇప్పుడు కర్ణాటక అక్రమ ప్రాజెక్టులను అడ్డుకోకపోతే ఆర్డీఎస్‌తో పాటు తుమ్మిళ్ల భవిష్యత్తు కూడా ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. చివరి దశలో ఉన్న పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తే గ్రావిటీ ద్వారా నారాయణ పేట, కొడంగల్ కు నీళ్ళు వచ్చే అవకాశం ఉన్నప్పటికీ ఉద్దేశ్యపూర్వకంగా దాన్ని పక్కనబెట్టారు. కమిషన్ల కొడంగల్ లిఫ్ట్ పేరిట భీమా ప్రాజెక్టు ఆయకట్టు రైతుల శాశ్వత ప్రయోజనాలను దెబ్బతీసారు. 16.94 టీఎంసీల కేటాయింపులో సుమారు 7 టీఎంసీలను కొడంగల్ లిఫ్టుకు మళ్లించి రెండు లక్షల ఎకరాలకు నీళ్లు అందించే భీమా ప్రాజెక్టును నిర్వీర్యం చేశారు. కర్ణాటక అక్రమ ప్రాజెక్టుల ప్రభావం కేవలం ఆర్డీఎస్, తుమ్మిళ్ల, భీమా ప్రాజెక్టులకే పరిమితం కాదు. తుంగభద్ర నుంచి శ్రీశైలం జలాశయానికి వచ్చే ప్రవాహాలు తగ్గితే ఉమ్మడి పాలమూరు జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులు కల్వకుర్తి, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులతో పాటు తాగునీటి అవసరాలు, భవిష్యత్తు నీటి ప్రణాళికలు తీవ్రంగా దెబ్బతింటాయన్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా బ్రిడ్జి కం బ్యారేజీలను, ఎత్తిపోతల పథకాలను నిర్మించడానికి పూనుకుంటున్నది. ఇంత ద్రోహం జరుగుతుంటే మీరు, మీ ప్రభుత్వం ప్రేక్షక పాత్ర వహించడం తెలంగాణా ప్రయోజనాలకు ద్రోహం తలపెట్టడం కాదా అని లేఖలో పేర్కొన్నారు.
తమ జల హక్కులను కాపాడుకోవడానికి మరోసారి ఉద్యమించాల్సిన పరిస్థితి తీసుకురావద్దని హెచ్చరిస్తున్నాం.స్వార్థ రాజకీయాల కోసం రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టే ప్రతి నిర్ణయాన్ని బీఆర్ఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని పాలమూరు రైతాంగం భవిష్యత్తు కోసం, తెలంగాణ జల హక్కులను కాపాడటం కోసం బీఆర్ఎస్ నిర్విరామ పోరాటం చేస్తుంది. ఎంత దూరం దాకా అయినా వెళ్లి కొట్లాడుతుందని మాజీ మంత్రి హరీశ్ రావు స్పష్టం చేశారు.

# రేవంత్‌రెడ్డి రెగ్యులర్ సీఎం కాదు

మొదటిపేజీ తరువాయి
కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. కాంగ్రెస్ గెలిస్తే రాష్ట్రం ఆగమవుతుందని కేసీఆర్ అనాడే చెప్పారని అన్నారు. బీఆర్ఎస్ ఓటమితో రాష్ట్రం నష్టపోయిందని చెప్పుకొచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డి 72సార్లు ఢిల్లీ వెళ్లి ఏం సాధించారని ప్రశ్నించారు. బుధవారం సత్తుపల్లిలో కేటీఆర్ పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ఏవర్గాన్ని వదిలిపెట్టకుండా కాంగ్రెస్ సర్కార్ వేధిస్తోందని ధ్వజమెత్తారు. సత్తుపల్లి విలేకర్లకు మండల రిపోర్టర్లుగా అక్రిడిటేషన్ జారీ చేసి రేవంత్‌రెడ్డి సర్కార్ అన్యాయం చేసిందని మాజీ మంత్రి కేటీఆర్ ఆగ్రహించారు. మొన్న జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కల్లూరు మున్సిపాల్టీ బీఆర్ఎస్ గెలిచేదని.. సత్తుపల్లిలో కూడా స్వల్ప ఓట్లతో ఈ స్థానం చేజార్చుకున్నామని తెలిపారు. ఆయా ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలిస్తే పార్టీ శ్రేణులు పొంగిపోకూడదని.. ఓడితే కృంగిపోకూడదని పేర్కొన్నారు. తెలంగాణ మారుమూల ప్రాంతాలు ఎక్కడకు వెళ్లినా దుర్మార్గపు కాంగ్రెస్ పాలన పోవాలని.. కేసీఆర్ పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సిద్ధించిన తర్వాత కేసీఆర్ హయాంలోని మొదటి పదేళ్లు పునాది రాళ్లు వేసుకున్నామని వివరించారు. రాష్ట్రంలో మళ్లీ అభివృద్ధి జరగాలంటే కేసీఆర్ రావాలని ప్రజలే అంటున్నారని తెలిపారు. కేసీఆర్ ఓటములు, గెలుపులు చూశారని.. అనాడు తెలుగుదేశం పార్టీలో అన్నగారితో కలిసి నడిచారని ప్రస్తావించారు. అన్నదాతలకు రైతుబంధు పూర్తిగా చేయకుండా వేధిస్తోందని ధ్వజమెత్తారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడంలోనూ రేవంత్‌రెడ్డి సర్కార్ విఫలమైందని మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వంలో ఇదే ఖమ్మం జిల్లాకు, కొత్త గూడెం జిల్లాకు, ఉమ్మడి ఖమ్మం జిల్లాకు గోదావరిలోని నీటిని ఒడిసిపట్టి మొత్తం సస్యశ్యామలం కావాలి.. ఖమ్మం జిల్లా రూపు రేఖలను మార్చాలనే ప్రయత్నం కేసీఆర్ బలంగా చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ వాళ్లు జల యజ్ఞంలో భాగంగా రాజీవ్ సాగర్, ఇందిరా సాగర్ అనే రెండు ప్రాజెక్టులకు రాళ్లు వేసి పోయారు. కానీ చేసింది పెద్దగా ఏం లేదు. కానీ కేసీఆర్ ఎవరో సంబంధం లేని నాయకుల పేర్లు ఎందుకని ఆలోచన చేసి మీ జిల్లా మొత్తం తెలంగాణకు ఆరాధ్య దైవమైన భద్రాద్రి సీతారామ స్వామి వారి పేరు మీద సీతారామ ప్రాజెక్టు అని పెట్టి మన జిల్లాకు 7 లక్షల ఎకరాలకు.. కొత్తగా నాలుగురన్నర లక్షల ఎకరాలకు కొత్త ఆయకట్టు.. ఎన్ఎస్పీల కింద కాలువల కింద ఉండే వ్యవసాయాన్ని స్థిరీకరించడానికి 2.50 లక్షల ఎకరాలకు మొత్తంగా 7 లక్షల ఎకరాలకు సాగునీరందించే బృహత్తర యజ్ఞానికి శ్రీకారం చుట్టారు. అందులో మీ సత్తుపల్లిలో 90 వేల ఎకరాల స్థిరీకరణ 40 వేల ఎకరాలు మొత్తం కలిపి లక్షా 30 వేల ఎకరాలు సీతారామ ప్రాజెక్టు పూర్తయితే మొట్టమొదటి ఫలితం అందుకునే నియోజకవర్గం మీ సత్తుపల్లి అని కేటీఆర్ అన్నారు. ఒకటి రెండు కాదు దాదాపు 10వేల కోట్ల రూపాయలతో ప్రారంభమైంది సీతారామ ప్రాజెక్టు. అందులో 8 వేల కోట్ల రూపాయలు కేసీఆర్ ప్రభుత్వమే ఖర్చు పెట్టింది. అంటే 80 శాతం నిధులు మనం ఇప్పటికే ఖర్చు పెట్టాం. మరి ఈ రెండున్నర సంవత్సరాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత జిల్లా మొత్తం కాంగ్రెస్‌కే గెలుపు అందించిన తర్వాత వాళ్లు మనకేం ఇచ్చారు.. ఇవాళ ఖమ్మం జిల్లా రైతులు ఆలోచన చేయాలి. జిల్లా నుంచి ఉపముఖ్యమంత్రి, వ్యవసాయ మంత్రి, రెవెన్యూ మంత్రి.. ముగ్గురు మంత్రులున్నారు. పవర్‌ఫుల్ పోర్ట్‌పోలియోల్లో ఉన్నారు.. పవర్ అంతా ఖమ్మం జిల్లాలోనే ఉందట. కానీ ఖమ్మం జిల్లా ప్రజలకు ఏం ఒరిగింది. ఖమ్మం జిల్లా రైతులకు ఏం జరిగింది.. దయచేసి మీరు ఆలోచించాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.

# సాయికృష్ణది కస్టోడియల్ డెత్

- డెడ్‌బాడీని మాయం చేసేశారు
- వారెంట్ ఉన్నా కోర్టులో హాజరు పర్చలేదు
- సస్పెండయిన సిఐ నాగరాజ్ కనుసన్నల్లోనే హత్య
- సాయికృష్ణ కేసులో కోర్టుకు సిట్ రిమాండ్ రిపోర్ట్

రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపిన గాదె సాయికృష్ణ మిస్సింగ్ కేసు మిస్టరీకి అధికారికంగా తెరపడింది. ఈ కేసులో అరెస్టయిన సీఐ నాగరాజును రిమాండ్ రిపోర్ట్‌తో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. సాయికృష్ణది సాధారణ మిస్సింగ్ కేసు కాదని, అది కస్టడీయల్ డెత్ కేసుగా పేర్కొంటూ దర్యాప్తు బృందం కోర్టుకు నివేదిక సమర్పించింది. బుధవారం విజయవాడ 2వ అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో ఈ కేసు నిందితుడు సీఐ నాగరాజును హాజరుపరిచిన సిట్ అధికారులు.. దర్యాప్తులో వెలుగుచూసిన పలు కీలక అంశాలను కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. సాయికృష్ణది కస్టోడియల్ డెత్ అని, అతడి డెడ్‌బాడీని మాయం చేశారని సిట్ తన రిమాండ్ రిపోర్ట్‌లో పేర్కొంది. రిమాండ్ రిపోర్టులో సిట్ కీలక విషయాలను వెల్లడించింది. నాన్ బెయిలబుల్ వారెంట్ ఉన్నా కోర్టులో హాజరుపర్చలేదని సిట్ వెల్లడించింది. గాదె సాయికృష్ణ మిస్సింగ్ కేసులో సిట్ దర్యాప్తు కొనసాగుతోంది. ప్రభుత్వాస్పత్రిలో సీఐ నాగరాజుకు వైద్య పరీక్షలు పూర్తికావడంతో 2వ ఏజేఎస్ కోర్టులో పోలీసులు హాజరుపర్చారు. ఈ సందర్భంగా కోర్టుకు సిట్.. రిమాండ్ రిపోర్టును సమర్పించింది. సాయికృష్ణను నాన్ బెయిలబుల్ వారెంట్‌లో తీసుకువచ్చి మాయం చేశారు. మే 5 నుంచి జూన్ 19 మధ్య కృష్ణలంక పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఘటన జరిగింది. సాయికృష్ణ తల్లి విజయలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదుతో విచారణ చేపట్టాం. 17 మంది సాక్షులను విచారణ చేశాం. ఫోరెన్సిక్ బృందం సాయంతో సీసీ కెమెరా ఫీడు స్వాధీనం చేసుకున్నాం. సాయికృష్ణ మిస్సింగ్ కేసులో హిమజ అనే స్టేషన్ సిబ్బందిని విచారించాం. కృష్ణలంక పోలీస్టేషన్‌లో సీసీపుటేజీ డేటా సిస్టమ్‌లో లేదు. సాయికృష్ణ మృతదేహాన్ని పోలీస్ స్టేషన్‌లోనే చూసినట్లు ఎస్ఐ వాంగ్మూలం ఇచ్చారు. మే5 నుంచి మే8 మధ్య సాయికృష్ణని కృష్ణలంక పీఎస్‌లో చూసినట్లు ఎస్ఐ వాగ్మూలం ఇచ్చారు' అని రిమాండ్ రిపోర్ట్‌లో సిట్ పేర్కొంది. సాక్షాలను నాశనం చేయడానికి , పోలీసు కస్టడీలో లేకుండా పోవడానికి సీఐ నాగరాజే కారణం. సీసీపుటేజ్ డేటా 1-5-26 నుంచి 1-6-26 వరుకు డీవీఆర్‌లో లేకుండా చేశారు. ఫోరెన్సిక్ బృందానికి పరీక్ష కోసం డీవీఆర్‌లను పంపించాం. సాయికృష్ణ మరణించాడని తెలిసినా కూడా కృష్ణలంక పోలీస్ సిబ్బంది ఆ సమాచారం మెజిస్ట్రేట్‌కు చేరవేయలేదు. సాయికృష్ణ మరణించాడని అతని తల్లి స్టేషన్‌కు వెళితే సీఐ నాగరాజు దూషించాడు. హైకోర్టులో సాయికృష్ణ తల్లి హెబియస్ కార్పస్ వేసినా కోర్ట్ ముందు వాస్తవాలను వెల్లడించలేదు. హైకోర్ట్ ముందు నిజాలు దాచారు , కోర్ట్‌ను తప్పుదోవ పట్టించారు. ఈ పరిణామాలన్నీ గమనించాక సైంటిఫిక్ ఎవిడెన్స్ చెరిపివేయడం ద్వారా సాయికృష్ణను హత్య చేశాడని గుర్తించాం. సాయికృష్ణ మిస్సింగ్ కేసులో ఆధారాలు పూర్తిగా ధ్వంసం చేశారు. అన్ని అంశాలు తెలుసుకోవాలంటే నిందుతుడైన నాగరాజును విచారించాల్సి ఉంది. జూన్ 2 కంటే ముందే సాయికృష్ణ మరణించాడని మేము విశ్వస్తున్నాం. కస్టడీలో ఉండగా గాయాలపాలై మరణించాడని అన్ని ఆధారాలు స్పష్టంగా చెబుతున్నాయి' అంటూ రిమాండ్ రిపోర్ట్‌లో సిట్ వెల్లడించింది. చివరకు సాయికృష్ణను కస్టోడియల్ డెత్ చేశారని సిట్ నిర్ధారించింది. సిట్ తరఫున వాదనలు వినిపించిన ప్రభుత్వ న్యాయవాది ప్రకారం.. గత నెల 8న మార్కాపురంలో టాస్క్‌ఫోర్స్ పోలీసులు గాదె సాయికృష్ణను అదుపులోకి తీసుకున్నారు. అతడిపై నాన్-బెయిలబుల్ వారెంట్ ఉన్నప్పటికీ, చట్ట ప్రకారం కోర్టులో హాజరుపరచలేదని తెలిపారు. ఇది కోర్టు ధిక్కరణ కిందకు వస్తుందని పేర్కొన్నారు. దర్యాప్తులో సాయికృష్ణ పోలీసుల అదుపులో ఉండగానే మృతి చెందినట్లు ఆధారాలు లభించాయని సిట్ కోర్టుకు వెల్లడించినట్లు తెలుస్తోంది. అంతేకాక, మరణం అనంతరం అతడి మృతదేహాన్ని కూడా మాయం చేసినట్లు అనుమానాలు వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో కేసు తీవ్రత మరింత పెరిగింది. అయితే సాయికృష్ణ
మృతదేహాన్ని మాయం చేశారన్న ఆరోపణలకు ఆధారాలేమిటని న్యాయమూర్తి ప్రశ్నించినట్లు సమాచారం. దీనికి స్పందించిన దర్యాప్తు వర్గాలు.. కేసుకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్‌ను ఉద్దేశపూర్వకంగా తొలగించినట్లు ప్రాథమిక విచారణలో తేలిందని కోర్టు దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది. ఇదిలా ఉండగా, తన కుమారుడు కనిపించడం లేదంటూ సాయికృష్ణ తల్లి ఇప్పటికే హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేశారు. ఆ పిటిషన్ విచారణ, సిట్ దర్యాప్తు, తాజాగా కోర్టులో వెల్లడైన అంశాలు కేసును మరింత కీలక దశకు తీసుకెళ్లాయి. నాగరాజు రిమాండ్ రిపోర్టులో నమోదైన అంశాలు, సిట్ కోర్టుకు సమర్పించిన వివరాలు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి.

# చంద్రబాబు జేబు సంస్థగా పోలీస్ వ్యవస్థ

- సాయికృష్ణ కేసులో సాక్ష్యాలను మాయం చేశారు
- పోలీసుల తీరుకు నిరసనగా వచ్చేనెల 29న పాదయాత్ర
- మీడియా సమావేశంలో అంబటి రాంబాబు

ఏపీలో పోలీసు వ్యవస్థ చంద్రబాబు జేబు సంస్థగా మారిందని మాజీ మంత్రి అంబటి రాంబాబు సంచలన ఆరోపణలు చేశారు. సాయికృష్ణ కేసులో సాక్ష్యాలను మాయం చేశారు. ఏ తప్పు చేయకపోయినా తనను అరెస్ట్ చేశారంటూ మండిపడ్డారు. 18 రోజుల పాటు రాజమండ్రి జైల్లో ఉంచారు. వచ్చే నెల 29న వినతి పాదయాత్ర చేస్తా అని అంబటి ప్రకటించారు. అంబటి రాంబాబు మీడియాతో మాట్లాడుతూ..'కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఒత్తిడితోనే నాపై కేసులు నమోదు చేశారు. నా ఇంటిపై దాడి చేయడమే కాకుండా నాపై అక్రమంగా రెండు కేసులు పెట్టారు. నన్ను జైలులో ఉంచారు. రెండు కేసుల్లో ఏడేళ్ళ లోపు శిక్ష పడే సెక్షన్లే పెట్టారు. ఈ కేసులో ఇద్దరు సీఐలు, ఒక ఎస్ఐకి హైకోర్టు.. కోర్టు ధిక్కరణ కింద నోటీసులు ఇచ్చింది. వంశీధర్ అనే సీఐ, మధు అనే ఎస్ఐ ఇల్లీగల్‌గా నన్ను లోపలేశారు. పట్టాభిపురం సీఐ గంగా వెంకటేశ్వర్లుకి హైకోర్టు నోటీస్ ఇచ్చింది. ఈ ముగ్గురు పోలీసులను కేంద్ర మంత్రి పెమ్మసాని పురిగొల్పి నన్ను అరెస్ట్ చేయించారు. డీజీపీ, ఐజీ, ఎస్పీ, డిఎస్పీలకు చెబుతున్నాను. నా ఇంటిపై దాడి చేసిన వాళ్లపై ఎందుకు చర్యలు తీసుకోలేదు. అందుకే వచ్చే నెల 29వ తేదీన వినతి పాదయాత్ర చేస్తున్నాను. పోలీస్ వ్యవస్థ చంద్రబాబు జేబు సంస్థగా కొనసాగుతుంది. సాయికృష్ణ అంశంపై మేము పోరాడటానికి కారణం వ్యవస్థలు నిర్వీర్యం అవుతున్నాయనే. కృష్ణలంక పోలీస్ స్టేషన్లో ఏడాది సీసీటీవీ ఫుటేజ్ మాయం చేశారు. ఏడాది నుండి పీఎస్‌లో నేరాలు జరుగుతున్నాయి. ఐజీ రవి ప్రకాష్ ఆధ్వర్యంలోనే సాక్ష్యాధారాలు మాయం చేశారు. సీఐ నాగరాజుతో బేరసారలాడారు. ఏ పోలీస్ పేరు చెప్పవద్దని సీఐ నాగరాజును బతిమలాడారు. ఏ తప్పు చేయకపోయినా నన్ను అరెస్టు చేసి జైలులో వేశారు. కానీ, సీఐ నాగరాజును లాకప్‌లో ఎందుకు వేయలేదు?. పోలీసులు ప్రజలను కాపాడలేరు. సీఎం, హోంమంత్రి విఫలమయ్యారు. పవన్ కల్యాణ్.. నాగరాజును జిందాబాద్ అంటారేంటి ఆయనకు సిగ్గు అనిపించడం లేదా?. పవన్ కల్యాణ్ ఆత్మవిమర్శ చేసుకోవాలి. హోంమంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

# రేణుక ఎల్లమ్మ ఆలయ బ్రహ్మోత్సవాలు

మొదటిపేజీ తరువాయి
అమ్మవారి కల్యాణోత్సవం సందర్భంగా దేవాలయం నుండి కల్యాణ మండపం వరకు మంత్రి మేళతాళాలతో ఊరేగింపుగా పట్టు వస్త్రాలను తీసుకువచ్చి అమ్మవారికి సమర్పించారు. అనంతరం భక్తులతో కలిసి శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి జమదగ్ని మహర్షి వారి దివ్య కల్యాణ మహోత్సవంలో మంత్రి పాల్గొన్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. రేణుక ఎల్లమ్మ దేవాలయాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసీల్దార్ పద్మ, ఎంపీడీఓ వేద రక్షిత, ఆలయ చైర్మన్ వెంకట్ రెడ్డి, ఈఓ నాగిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేశ్ పాల్గొన్నారు.

# రైతుబంధు విషయంలో మరోసారి దగా

మొదటిపేజీ తరువాయి
కేసీఆర్ హయాంలో ఇచ్చిన రైతు బంధును సక్కగా ఇచ్చినా కూడా రూ.30 వేల కోట్లు ఇంకా తెలంగాణ రైతులకి బాకీ ఉన్నావని విమర్శించారు. తెలంగాణ రైతులు రేవంత్ రెడ్డి మోసాలను గమనించాలని కోరారు. రాష్ట్రంలో ప్రస్తుతం కొనసాగుతున్న సర్ కార్యక్రమం ముగిసిన తరువాత ఎన్నికలకు వెళ్లనున్న దృష్ట్యా వానాకాలం రైతు బంధు వేస్తామని నాటకాలాడుతున్నారని, వానాకాలం, యాసంగి కాలం ఇవ్వాల్సిన బాకీని ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి బ్యాంకును కూడా బ్లాక్ మెయిల్ చేసే మొనగాడని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రస్తుతం సాగుతున్న పాలనపై, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఉన్న సంబంధాలపై ఆయన పలు సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమ పథకాలను పక్కనబెట్టేసిందని జగదీష్ రెడ్డి ఆరోపించారు. ఈ ప్రభుత్వంలో స్కామ్‌లు తప్ప స్కీమ్‌లు లేవని విమర్శిస్తూ.. ముఖ్యంగా 'కుసుమ్' పథకంలో దాదాపు వెయ్యి కోట్ల రూపాయల భారీ కుంభకోణం జరిగిందని పేర్కొన్నారు. ఈ స్కామ్‌లో కొందరు పెద్దల పేర్లు వినపడుతున్నాయని, దీనిపై రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తక్షణమే సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఇదే సమయంలో కాంగ్రెస్ అంతర్గత రాజకీయాలపై స్పందిస్తూ.. పీసీసీ చీఫ్ పదవికి ఎసరు పెడుతున్నారంటూ వ్యాఖ్యానించారు. మెట్రో ప్రాజెక్టుల విషయంలో బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటేనంటూ చేస్తున్న ప్రచారాన్ని జగదీష్ రెడ్డి తిప్పికొట్టారు. నిజానికి మెట్రో విషయంలో బీజేపీ , 'హైబ్రిడ్ కాంగ్రెస్' ఒక్కటయ్యాయనే విషయం స్పష్టంగా తేలిపోయిందన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి
రేవంత్ రెడ్డి, ప్రధాని మోదీతో జట్టు కట్టారని విమర్శించారు. చంద్రబాబు, మోదీ ఆలోచనల నుండి పుట్టిన ఒక క్రాస్ బ్రీడ్, హైబ్రిడ్ సీఎం ప్రస్తుతం రాష్ట్ర పాలన సాగిస్తున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు పాల్పడుతూ, జాతీయ బ్యాంకులను భయపెడుతున్నారని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి బ్లాక్‌మెయిల్ చేయబట్టే.. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్వయంగా ఇతర కేంద్ర మంత్రులతో రేవంత్‌కు సమావేశాలు ఏర్పాటు చేయిస్తున్నారని అన్నారు. దీన్ని బట్టి చూస్తే కిషన్ రెడ్డి, సీఎం రేవంత్ రెడ్డికి పీఏ లాగా పని చేస్తున్నారా? అనే అనుమానం కలుగుతోందని ఎద్దేవా చేశారు. అంతేకాకుండా, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటనలకు ప్రభుత్వం ఎందుకు అంతలా భయపడుతోందని ఆయన ప్రశ్నించారు. జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలంగాణలో పార్టీ ఆఫీస్ ఏర్పాటు చేయడంపై జగదీష్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పవన్ కళ్యాణ్ తెలంగాణలోనే కాదు, దేశంలో ఎక్కడైనా తమ పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకోవచ్చని అన్నారు. ఇందులో కొత్తగా ఆఫీస్ పెట్టడం ఏముందని, ఆయన ఎప్పటి నుంచో ఇక్కడే ఉన్నారు కదా అని గుర్తుచేశారు. గతంలో తెలంగాణ వచ్చినందుకు నిరసనగా 11 రోజులు అన్నం తినకుండా పవన్ కళ్యాణ్ చేసిన దీక్ష కూడా తెలంగాణలోనే జరిగిందని పేర్కొన్నారు. ఇక్కడి తిండితోనే వాళ్ల శరీరం నిర్మాణం అయిందని వ్యాఖ్యానించారు. చివరగా.. పవన్ కళ్యాణ్, మోదీ, చంద్రబాబు, రేవంత్ రెడ్డి.. వీరందరూ ఒకే కూటమిగా, ఒక్కటిగానే పనిచేస్తున్నారని జగదీష్ రెడ్డి స్పష్టం చేశారు.

# బాల్క సుమన్‌కు హైకోర్టులో ఊరట

మొదటిపేజీ తరువాయి
గతంలో ఆయన చేసిన కొన్ని వ్యాఖ్యలు తీవ్ర వివాదానికి దారితీయడంతో సింగరేణి యాజమాన్యం ఇచ్చిన ఫిర్యాదు మేరకు సుమన్‌పై కేసు నమోదైన సంగతి తెలిసిందే. ఈ కేసుపై విచారణ జరిపిన న్యాయస్థానం ఆయనకు షరతులతో కూడిన బెయిల్‌ను మంజూరు చేస్తూ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. హైకోర్టు ఆదేశాల ప్రకారం బాల్క సుమన్‌కు రూ. 25 వేల వ్యక్తిగత బాండ్‌తో పాటు, ఇద్దరి పూచీకత్తు సమర్పించాలనే నిబంధనపై బెయిల్ లభించింది. వివాదాస్పద వ్యాఖ్యల కేసులో అరెస్ట్ భయం లేకుండా ఈ బెయిల్ నిర్ణయం ఆయనకు పెద్ద ఉపశమనాన్ని కలిగించింది. కోర్టు విధించిన నిబంధనలకు కట్టుబడి ఉండాలని, దర్యాప్తునకు సహకరించాలని ఈ సందర్భంగా స్పష్టం చేయడం జరిగింది.

# తుంగభద్ర, ఆర్డీఎస్‌లపై సిఎం రేవంత్ సమీక్ష

మొదటిపేజీ తరువాయి
తుంగభద్ర నుంచి శ్రీశైలం జలాశయానికి వచ్చే ప్రవాహాలు తగ్గితే ఉమ్మడి పాలమూరు జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులు కల్వకుర్తి, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులతో పాటు తాగునీటి అవసరాలు, భవిష్యత్తు నీటి ప్రణాళికలు తీవ్రంగా దెబ్బతింటాయి. తుంగభద్ర జలాలను కర్ణాటక ఇష్టారాజ్యంగా వినియోగించకుండా బచావత్ ట్రిబ్యునల్ అనేక నిబంధనలను కృష్ణా అవార్డులో పొందుపరచింది. అయినప్పటికీ ఆ నిబంధనలు ఖాతరు చేయకుండా, ఎటువంటి అనుమతులు లేకుండా బ్రిడ్జి కం బ్యారేజీలను, ఎత్తిపోతల పథకాలను నిర్మించడానికి పూనుకుందన్న ప్రచారం ఉంది. ప్రస్తుతం రాజోలిబండ ఆనకట్టకు 100 మీటర్ల ఎగువన అక్రమంగా కర్ణాటక నిర్మిస్తున్న కురిడి లిఫ్ట్, చిక్కాల పర్వి, చిక్కాలమంచి బ్యారేజీలు పూర్తయితే తెలంగాణ వాటా మరింత తగ్గిపోతుంది. ఆర్డీఎస్ పూర్తిగా నిర్వీర్యమయ్యే ప్రమాదం ఏర్పడుతుంది. తెలంగాణ ప్రయోజనాలను కాపాడాల్సిన అవసరం ఉందని గ్రహించిన సిఎం వీటిపై ఆరా తీసారు. దీంతో మంత్రులు, అధికారులతో ఆయన సమీక్షించారు. ఇదిలావుంటే తుంగభద్రపై కర్ణాటక అక్రమ ప్రాజెక్టులను అడ్డుకుని ఆర్డీఎస్, తుమ్మిళ్ల, భీమా ప్రాజెక్టుల ప్రయోజనాలను కాపాడాలని సీఎంకు మాజీమంత్రి హరీష్ రావు సూచించారు. ఈ మేరకు బుధవారం సీఎం రేవంత్ రెడ్డికి రాసిన లేఖను హరీశ్ రావు విడుదల చేశారు.

# సాయికృష్ణ అదృశ్యం కేసులో సిబిఐ విచారణ

## హైకోర్టులో పిల్ దాఖలు...సిట్ దర్యాప్తుపై ప్రభుత్వ వివరణ
## విచారణ జూలై 6కు వాయిదా వేసిన కోర్టు

విజయవాడ కృష్ణలంకకు చెందిన గాదె సాయికృష్ణ కేసు ఆంధ్రప్రదేశ్ రాజకీయ, పోలీస్ వర్గాల్లో సంచలనంగా మారింది. దర్యాప్తులో అసలు న ఇజాలు వెలికి రావడం లేదు. అసలు సాయికృష్ణ ఏమయ్యాడనే దానికి సమాధానం దొరకడం లేదు. ఈ కేసు విచారణను కేంద్ర దర్యాప్తు సంస్థకి అప్పగించాలని కోరుతూ ఏపీ హైకోర్టులో దాఖలైన ప్రజాహిత వ్యాజ్యంపై బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఈ కేసు విచారణ సందర్భంగా ఏపీ ప్రభుత్వం తరఫున అడ్వొకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ కోర్టుకు దర్యాప్తు పురోగతిని వివరించారు. ఈ కేసు సమగ్ర దర్యాప్తు కోసం ఇప్పటికే పోలీసు ఉన్నతాధికారులతో కూడిన ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసినట్లు ఏజీ ధర్మాసనానికి తెలిపారు. ఈ కేసులో దర్యాప్తు పారదర్శకంగా, సక్రమంగా సాగేందుకు ప్రభుత్వం అన్నిరకాల కఠిన చర్యలు తీసుకుందని ఏజీ వెల్లడించారు.

## సర్పంచ్ ఇంటికి జీపీ ట్యాంకర్ సేవలు.!



-నిబంధనలు తుంగలో తొక్కి సొంత పనులకు వినియోగం -- ప్రజల ఆగ్రహం

**కరపత్రం ప్రతినిది అందోలు (జూన్ 24)**
గ్రామాభివృద్ధి కోసం ప్రభుత్వం లక్షలాది రూపాయలు వెచ్చించి మంజూరు చేసిన గ్రామ పంచాయతీ ట్యాంకర్‌ను సొంత ఇంటి నిర్మాణానికి వాడుకుంటూ వేల్పుగొండ సర్పంచ్ నిబంధనలను ఉల్లంఘిస్తున్నారు. గ్రామ పంచాయతీ ట్యాంకర్‌ను కేవలం గ్రామంలోని తాగునీటి సరఫరా, పారిశుధ్యం, హరితహారం లాంటి ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల కోసం మాత్రమే ఉపయోగించాలని ప్రభుత్వ నిబంధనలు స్పష్టం చేస్తున్నాయి. వ్యక్తిగత అవసరాలు లేదా ప్రైవేట్ కాంట్రాక్టు పనులకు వాడుకోవడం పూర్తిగా చట్టవిరుద్ధం. ఇలా ఇష్టానుసారంగా వినియోగిస్తే గ్రామ పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్‌లపై ఫిర్యాదు చేయాలని ప్రభుత్వం ఇప్పటికే ఆదేశాలు జారీ చేసింది.అయితే టేక్మాల్ మండల పరిధిలోని వేల్పుగొండ గ్రామ సర్పంచ్ మాత్రం. కంచే చేను మేస్తే కాపాడేదెవరు, అన్న చందంగా తన ఇంటి నిర్మాణ పనులకు జీపీ ట్యాంకర్‌ను వాడుకుంటే నన్ను అడిగే వారెవరు! అన్నట్టు వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పరిపాలన అందించాల్సిన వ్యక్తే నిబంధనలు ఉల్లంఘిస్తుండడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయమై ఎంపీడీవోను వివరణ కోరగా, పూర్తి వివరాలు సేకరించి చర్యలు తీసుకుంటామని తెలిపారు

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలి- ఖని ఏసీపీ రమేష్

**కరపత్రం ప్రతినిది, గోదావరిఖని జూన్ 24:**
జూన్ 22 నుంచి 26 వరకు నిర్వహిస్తున్న మాదకద్రవ్యాల నిర్మూలన అవగాహన వారోత్సవ కార్యక్రమాల్లో భాగంగా జూన్ 26న నిర్వహించనున్న అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు బుధవారం మంథని రిషిత ఫంక్షన్ హాల్‌లో మంథని సీఐ బుద్దె స్వామి, ఎస్సై మల్లయ్య ఆధ్వర్యంలో కాకతీయ హైస్కూల్, అలోక్ హైస్కూల్, మేరీ మెట్రిక్యులేషన్ స్కూల్, తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ గురుకులం విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గోదావరిఖని ఏసీపీ రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ గతంలో గంజాయి వంటి మత్తు పదార్థాల గురించి చాలా మందికి అవగాహన కూడా ఉండేది కాదని, ముఖ్యంగా 30 నుంచి 40 సంవత్సరాల వయస్సు గల తల్లిదండ్రులను, పెద్దలను అడిగితే వారి జీవితంలో గంజాయిని చూసిన సందర్భాలు కూడా చాలా అరుదుగా ఉండేవని అన్నారు. కాలక్రమేణా ఇతర ప్రాంతాల నుంచి ఈ మత్తు పదార్థాలు రాష్ట్రాలకు, జిల్లాలకు, గ్రామాలకు



విస్తరించాయని పేర్కొన్నారు. ఒకసారి గ్రామాల్లోకి ప్రవేశించిన తర్వాత అవి కుటుంబాల వరకు చేరే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. మత్తు పదార్థాలు యువత శారీరక,మానసిక సామర్థ్యాలను తీవ్రంగా దెబ్బతీస్తాయని, వారి భవిష్యత్తును నాశనం చేసే ప్రమాదం ఉందని తెలిపారు.యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండేందుకు, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకునేందుకు క్రీడా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. క్రీడలు యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు చెడు వ్యసనాలకు దూరంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు. సినిమాలు, సామాజిక మాధ్యమాల ప్రభావానికి లోనుకాకుండా యువత సానుకూల అంశాలను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా సామాజిక మాధ్యమాల్లో ప్రచారమయ్యే తప్పుడు ఆకర్షణలు, ధూమపానం, మత్తు పదార్థాల వినియోగాన్ని ప్రోత్సహించే సందేశాలకు ప్రభావితమవకుండా జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో వివిధ వృత్తులు చేస్తున్న యువకుల్లో కూడా ధూమపానం, మద్యం, గంజాయి వంటి అలవాట్లు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. సమాజంలో ఇటువంటి చెడు అలవాట్లు క్రమంగా వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. యువత ఎక్కువగా ఈ మత్తు పదార్థాల బారిన పడే అవకాశం ఉన్నందున వారికి అవగాహన కల్పించడం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. మత్తు పదార్థాల వినియోగం, విక్రయం లేదా సరఫరాకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిసినా నిర్భయంగా పోలీసులకు తెలియజేయాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తామని హామీ ఇచ్చారు. యువత తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మత్తు పదార్థాలకు దూరంగా ఉండి విద్య, క్రీడలు,ఉపాధి, వ్యక్తిత్వ వికాసంపై దృష్టి సారించాలని సూచించారు.

## ఖని లెక్చరర్ కు డాక్టరేట్

**కరపత్రం ప్రతినిది, గోదావరిఖని జూన్ 24:**
గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థి, కామర్స్ గెస్ట్ ఫ్యాకల్టీ వడ్లూరి కిరణ్ కుమార్ కు రాజస్తాన్ లోని జ్యోతి విద్యాపీఠ్ పీ.హెచ్.డీ (డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ) పట్టాను ప్రదానం చేశారు. ప్రపంచీకరణ నేపథ్యంలో బ్యాంకింగ్, ఇన్సూరెన్స్ సేవలు అనే అంశంపై పరిశోధన చేసి డాక్టరేట్ పొందినందుకు ఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య జై కిషన్ ఓఝా, అధ్యాపక బృందం కిరణ్ కుమార్ ను అభినందించి శాలువాతో సన్మానించారు. ఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థి అయిన వి.కిరణ్ కుమార్ అకడమిక్స్ లో పీ.



హెచ్ డీ లాంటి ఉన్నత విద్యను అభ్యసించడం ద్వారా విద్యార్థులకు మరిన్ని మెళుకువలు, నైపుణ్యాలను నేర్పించవచ్చని, అలాగే విద్యార్థులకు పరిశోధన పద్ధతులు నేర్పించవచ్చని ప్రిన్సిపాల్ తన సందేశంలో పేర్కొన్నారు.

# పెండింగ్ డీఏలు, పీఆర్సీ వెంటనే ప్రకటించాలి:

టీపిటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నబోయిన తిరుపతి

**కరపత్రం ప్రతినిది, జమ్మికుంట, జూన్ 24:**
రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల పట్ల నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని టీపిటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నబోయిన తిరుపతి డిమాండ్ చేశారు. జమ్మికుంటలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఉద్యోగులు, ఉపాధ్యాయులకు రావాల్సిన పెండింగ్ డీఏలను విడుదల చేసి సంబంధిత ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేయాలని, అలాగే పీఆర్సీని వెంటనే ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పెండింగ్‌లో ఉన్న మూడు డీఏలను చెల్లిస్తామని, కొత్త పీఆర్సీని అమలు చేసి ఉద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపుతామని ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు. అయితే అధికారంలోకి వచ్చి చాలా కాలం గడిచినా ఆ హామీల అమలుపై ప్రభుత్వం ఎలాంటి



చర్యలు తీసుకోకపోవడం వల్ల ఉద్యోగులు, ఉపాధ్యాయులు తీవ్ర నిరాశకు గురవుతున్నారని అన్నారు.పెరుగుతున్న ధరలు, జీవన వ్యయాల నేపథ్యంలో ఉద్యోగులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, డీఏలు, పీఆర్సీ అమలు ఆలస్యం కావడం వారి కుటుంబాలపై అదనపు భారం మోపుతోందని పేర్కొన్నారు. ఉద్యోగులు ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల అమలులో కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, వారి సంక్షేమాన్ని ప్రభుత్వం విస్మరించడం బాధాకరమని విమర్శించారు.పెన్షనర్ల పరిస్థితి మరింత దయనీయంగా ఉందని, వారికి రావాల్సిన బకాయిలు చెల్లించకపోవడంతో అనేక మంది ఆర్థిక కష్టాల్లో జీవిస్తున్నారని తెలిపారు. పెన్షనర్లకు తక్షణమే బకాయిలు చెల్లించి వారికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని కోరారు.ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో కలిసి ఆందోళన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా అధ్యక్షుడు శ్రీరామాంజనేయులు, కరీంనగర్ జిల్లా టీపిటీఎఫ్ ఉపాధ్యక్షుడు మర్రి అవినాష్, జిల్లా కార్యదర్శి కోడిగూటి తిరుపతి, జమ్మికుంట మండల అధ్యక్షుడు కొండపాక తిరుపతి, సీనియర్ నాయకులు రాజు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ సిబ్బందికి రెయిన్‌కోట్లు అందజేసిన పోలీస్ కమిషనర్



**కరపత్రం ప్రతినిది, గోదావరిఖని జూన్ 24:**
రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. వర్షాకాలంలో విధి నిర్వహణకు ఉపయోగపడే రెయిన్‌కోట్లను బుధవారం పోలీస్ కార్యాలయంలో పోలీస్ సిబ్బందికి కమిషనర్ అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే సిబ్బంది సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఎండనకా, వాననకా రాత్రింబవళ్లు కష్టపడి విధులు నిర్వహించే సిబ్బందికి అత్యవసర పరిస్థితుల్లో రెయిన్‌కోట్లు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. విధి నిర్వహణ సమయంలో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండి బాధ్యతలను నిర్వర్తించాలని సూచించారు. వర్షాకాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె.శ్రీనివాస్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు శేఖర్, మల్లేశం,రమేష్ పాల్గొన్నారు.

## ఎల్లమ్మ తల్లికి బోనం సమర్పించిన కౌన్సిలర్ బండ సింధుజ

నియోజకవర్గ ప్రజల సుఖశాంతులు, ఆయురారోగ్యాల కోసం ప్రత్యేక పూజలు
సకాలంలో వర్షాలు కురిసి రైతులు సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్న సింధుజ

**కరపత్రం ప్రతినిది, హుజురాబాద్ జూన్ 24**
హుజూరాబాద్ పట్టణంలో నిర్వహించిన ఎల్లమ్మ తల్లి బోనాల మహోత్సవం భక్తిశ్రద్ధలతో, అత్యంత వైభవంగా జరిగింది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగ సందర్భంగా పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో అలంకరించుకుని బోనాలను తలపై మోసుకుంటూ ఊరేగింపులో పాల్గొనగా, డప్పు చప్పుళ్ళ, మంగళ వాయిద్యాల నడుమ బోనాల శోభాయాత్ర కన్నుల పండువగా సాగింది.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ కుమార్తె, హుజూరాబాద్ కౌన్సిలర్ బండ సింధుజ స్వయంగా బోనం ఎత్తుకుని ఎల్లమ్మ తల్లికి సమర్పించారు. అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి నియోజకవర్గ ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ప్రార్థించారు. ప్రజలకు ఎటువంటి ఆపదలు, అనర్థాలు కలగకుండా అమ్మవారి కటాక్షం ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు.బోనాల ఊరేగింపులో పట్టణంలోని అన్ని వర్గాల ప్రజలు, యువత, మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. కుల, మత భేదాలకు అతీతంగా ప్రతి ఇంటి నుంచి బోనం తీసుకువచ్చి అమ్మవారికి సమర్పించడం విశేషంగా నిలిచింది. భక్తులు జై ఎల్లమ్మ తల్లి నినాదాలతో ఆలయ ప్రాంగణాన్ని మారుమోగించారు. చిన్నారులు సాంస్కృతిక ప్రదర్శనలతో ఆకట్టుకోగా, మహిళలు భక్తిగీతాలు ఆలపిస్తూ పండుగకు మరింత శోభను తీసుకొచ్చారు.ఈ సందర్భంగా బండ సింధుజ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆరాధ్య దైవమైన ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. రైతులకు మంచి పంటలు పండాలని, సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని, యువతకు ఉపాధి అవకాశాలు లభించాలని, ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొని ప్రజలందరూ అభివృద్ధి బాటలో పయనించాలని కోరారు.బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్న సింధుజ, ఇటువంటి ఆధ్యాత్మిక వేడుకలు ప్రజల మధ్య ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు. ప్రజల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తానని, అమ్మవారి ఆశీస్సులతో హుజూరాబాద్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో



ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల నాయకులు, యువజన ప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామ, పట్టణ ప్రజలు పాల్గొని ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు పొందారు. బోనాల వేడుకలు భక్తి, ఆనందోత్సాహాల మధ్య ఘనంగా ముగిశాయి.

## నేటి నుండి ఇంటింటికీ ఓటర్ల నమోదు ఫారాల పంపిణీ

**కరపత్రం ప్రతినిది, వేములవాడ**
వేములవాడ అర్బన్ తహసిల్దార్ కార్యాలయ పరిధిలో ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమంలో భాగంగా జూన్ 25 నుండి మొదటి వారంలోగా బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలను అందించనున్నట్లు అర్బన్ తహసీల్దార్



జయంత్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఓటరు తన పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోను సిద్ధంగా ఉంచుకొని, ఫారాన్ని నింపి జూలై 24లోగా సంబంధిత బీఎల్ఓకు అందజేయాలని సూచించారు. అర్హులైన వారి ఓట్లు తొలగించబడవని, కేవలం మరణించిన, శాశ్వతంగా వేరే ప్రాంతాలకు మారిన లేదా డూప్లికేట్ ఓట్లను మాత్రమే తొలగిస్తామని పేర్కొన్నారు. అవసరమైన

## గోదావరిఖని--కాకినాడ నూతన ఆర్టీసీ బస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**కరపత్రం ప్రతినిది, గోదావరిఖని జూన్ 24:**
ప్రజల రవాణా సౌకర్యాలను మరింత మెరుగుపర్చే దిశగా గోదావరిఖని నుండి కాకినాడకు నూతన ఆర్టీసీ బస్సు సేవను బుధవారం రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ప్రారంభించారు. బస్సుకు పూజలు నిర్వహించి, జెండా ఊపి ఆయన సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ గోదావరిఖని, పరిసర ప్రాంతాల ప్రజలకు కాకినాడకు ప్రయాణించేందుకు ఈ కొత్త బస్సు సేవ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని రవాణా సౌకర్యాల కల్పనకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య, కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు. కొత్త బస్సు సేవ ప్రారంభం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.



కరపత్రం తెలుగు దిన పత్రిక
గురువారం జూన్ 25, 2026

# కంప్యూటర్ సాఫ్ట్ వేర్ కోర్సుల్లో ఆన్ లైన్ ద్వారా ఉచిత శిక్షణ

**కరపత్రం ప్రతినిధి హైదరాబాద్, జూన్ 24**



స్వర్ణ తెలంగాణ స్వయం ఉపాధి శిక్షణ పథకం ద్వారా 36వేల మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉచితంగా 100కు పైగా వివిధ కంప్యూటర్ సాఫ్ట్ వేర్ కోర్సుల్లో ఆన్ లైన్ ద్వారా ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు పేస్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఏ. వెంకట్ రెడ్డి తెలిపారు. ఆన్ లైన్ ఈ లెర్నింగ్ ద్వారా కోర్స్ పూర్తిచేసిన యువతకు కేంద్ర ప్రభుత్వం ఆమోదంచే నేషనల్ స్కిల్ అకాడమీ ద్వారా సర్టిఫికెట్ అందజేయడం జరుగుతుందని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆసక్తిగల నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. నేటి సమాజంలో పేద, మధ్యతరగతి విద్యార్థిని విదార్థులకు, నిరుద్యోగ యువతీ యువకులకు అత్యధిక జీత భత్యాలు, ఉద్యోగ అవకాశాలు గల కంప్యూటర్ సాఫ్ట్వేర్ రంగంలో ఆన్లైన్ శిక్షణ అందించడం ద్వారా ఉద్యోగావకాశాలు కల్పించేందుకు కంప్యూటర్ సాఫ్ట్వేర్ శిక్షణ రంగంలో 34 సంవత్సరాల అనుభవం గల పేస్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ సంస్థ నేషనల్ స్కిల్ అకాడమీ ఆధ్వర్యంలో ప్రతి ఏటా లేటెస్ట్ కంప్యూటర్ సాఫ్ట్వేర్ కోర్సుల్లో ఆన్లైన్ లో శిక్షణను అందించనున్నట్లు తెలిపారు. ఈ పథకం క్రింద ఏఐ, డేటా సైన్స్, మెషిన్ లెర్నింగ్, సైబర్ సెక్యూరిటీ, క్లౌడ్ కంప్యూటింగ్ వంటి 100 కోర్సులు ఎలాంటి కోర్స్ ఫీజు లేకుండా ఆన్ లైన్ ఈ-లెర్నింగ్ ద్వారా శిక్షణను అందించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థులకు విదేశాలలో అధిక వేతనాలతో ఉత్తమ ఉపాధి అవకాశాలు ఉంటాయని తెలిపారు. స్వర్ణ తెలంగాణ స్వయం ఉపాధి శిక్షణా పథకం ద్వారా రూ.1,50,000 వరకు కోర్స్ ఫీజులు గల వివిధ లేటెస్ట్ కంప్యూటర్ సాఫ్ట్వేర్ డిప్లొమా, పీజీ డిప్లొమా కోర్సులు ఎలాంటి కోర్స్ ఫీజు లేకుండా నేర్చుకొని సాఫ్ట్వేర్ రంగంలో ఉద్యోగాలు పొందాలని ఆయన సూచించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్, డిగ్రీ, ఇంజనీరింగ్, పీజీ విద్యార్థినీ విద్యార్థులు, నిరుద్యోగ యువతీ యువకులు జూలై 31వ తేదీ లోగా ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

దరఖాస్తు చేసుకునేందుకు వెబ్ సైట్: www.pacecomputers.org
వివరాలకు ఫోన్: 9505800047

# త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డికి అభినందన సత్కారం

**కరపత్రం ప్రతినిధి హైదరాబాద్, జూన్ 24**



త్రిపుర గవర్నర్ ఎన్. ఇంద్రసేనా రెడ్డి తన పర్యటనలో భాగంగా హైదరాబాద్ నగరానికి వచ్చిన సందర్భంగా బీజేపీ సీనియర్ నేత వై. కృష్ణ, బజరంగ్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.ఆర్.లక్ష్మణ్ రావు ల నేతృత్వంలో పలువురు బీజేపీ నేతలు, కార్యకర్తలు బుధవారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి అభినందించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనకు జ్ఞాపికను బహుకరించారు. కేంద్రంలో నరేంద్రమోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా ప్రయోజన పథకాలు, సామాజిక అభివృద్ధి, తదితర అంశాలపై వారు గవర్నర్ తో చర్చించారు.

# డీజీపీ సి.వి. ఆనంద్ ఐపీఎస్ కు టీఎన్జీవోస్ నేతల సత్కారం

**కరపత్రం ప్రతినిధి హైదరాబాద్, జూన్ 24**



తెలంగాణ రాష్ట్ర డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన సి.వి. ఆనంద్ ఐపీఎస్ ను టీఎన్జీవోస్ సెంట్రల్ యూనియన్ అధ్యక్షులు మారం జగదీశ్వర్, జనరల్ సెక్రటరీ ముజీబ్ హుస్సేనీ, అసోసియేట్ ప్రెసిడెంట్, బీటీఎన్జీవోస్ (గచ్చిబౌలి) హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు ముత్యాల సత్యనారాయణ గౌడ్, నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు సుమన్, తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి, ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు.

# భద్రకాళీ అమ్మవారిని దర్శించుకున్న రాష్ట్ర ఆడిట్ శాఖ సంచాలకుడు నరసింహన్

**కరపత్రం ప్రతినిధి వరంగల్, జూన్ 24**





వరంగల్ మహానగరంలోని చారిత్రక ప్రసిద్ధి గాంచిన భద్రకాళీ దేవస్థానాన్ని తెలంగాణ రాష్ట్ర ఆడిట్ శాఖ సంచాలకుడు ఇ. నరసింహన్ బుధవారం సందర్శించారు. ఆలయానికి చేరుకున్న నరసింహన్‌కు దేవస్థానం ఈవో రామల సునీత, ప్రధానార్చకుడు భద్రకాళి శేషులు పూర్ణకుంభం, మంగళ వాద్యాలతో ఘన స్వాగతం పలికారు. నరసింహన్ తో పాటు రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ పోరిక రాము, డిప్యూటీ డైరెక్టర్లు సునయన చౌహాన్, పరుశరాములు తదితరులు పాల్గొన్నారు. ముందుగా ఆది శంకరాచార్యులు, వల్లభ గణపతిని దర్శించుకున్న అనంతరం భద్రకాళీ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం ఆలయ మహామండపంలో ప్రధానార్చకుడు భద్రకాళి శేషుల ఆధ్వర్యంలో అర్చకులు మహాదాశీర్వచనం నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేసి అమ్మవారి చిత్రపటాన్ని నరసింహన్‌కు బహూకరించారు. ఈ కార్యక్రమంలో సహాయక ఆడిట్ అధికారులు సురేందర్ రెడ్డి, రవిప్రసాద్, రమేష్, ఆరిఫ్‌తో పాటు సీనియర్ ఆడిటర్లు సుమన్ రావు, అశోక్, కిషోర్, నాగరాజు, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు సమాజం మొత్తం తోడ్పడాలి

- టిఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత

**కరపత్రం ప్రతినిధిబ్యూరో, జూన్ 24**

మహిళలు ప్రతిభ, కష్టపడి పనిచేసే తత్వం కలిగి ఉన్నప్పటికీ సమాజంలో అనేక అడ్డంకులను ఎదుర్కొంటున్నారని, మహిళా సాధికారత కోసం ప్రభుత్వం, కుటుంబం, సమాజం సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత కల్వకుంట్ల కవిత అన్నారు. బుధవారం జూబ్లీహిల్స్ కన్వెన్షన్ సెంటర్‌లో వెటా ఇండియా నిర్వహించిన ఉమెన్ ఎంపవర్‌మెంట్ ప్రోగ్రామ్‌లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె మహిళల అభివృద్ధి, సమాన అవకాశాలు, సామాజిక మార్పుపై తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. మహిళలు విద్య, ఉద్యోగం, న్యాయవ్యవస్థ, రాజకీయాలు సహా అన్ని రంగాల్లో ప్రతిభ కనబరుస్తున్నప్పటికీ ఉన్నత స్థాయిలకు చేరుకునే క్రమంలో వివక్షను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పరీక్షల్లో ఉత్తీర్ణులయ్యే మహిళల సంఖ్య అధికంగా ఉన్నప్పటికీ పదోన్నతులు, కీలక బాధ్యతల విషయంలో తగిన అవకాశాలు అందడం లేదన్నారు. పెళ్లి, కుటుంబ బాధ్యతలు, పిల్లల సంరక్షణ వంటి కారణాలతో మహిళల కెరీర్‌కు అంతరాయం కలుగుతోందని, ఉద్యోగాల్లో ఉన్నత స్థానాలకు చేరుకునే సమయంలోనే వారు వెనుకబడుతున్నారని పేర్కొన్నారు. ఇంటి పనులు







నిర్వహిస్తూనే ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తిస్తున్న మహిళలు పురుషులతో సమానంగా కాకుండా మరింతగా శ్రమిస్తున్నారని చెప్పారు. తెలంగాణ ఏర్పాటయ్యాక పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు సాధించినప్పటికీ, ఆ పోస్టులు పూర్తిగా భర్తీ కాకపోవడం వెనుక కుటుంబాలు, సమాజం నుంచి సరైన ప్రోత్సాహం లేకపోవడమే కారణమని ఆమె అభిప్రాయపడ్డారు.

రాజకీయాల్లో మహిళలు ఎదుర్కొనే సవాళ్లను ప్రస్తావిస్తూ, ఒక మహిళా నాయకురాలిగా తాను ఏ అంశంపై మాట్లాడినా విషయపరంగా కాకుండా లింగ వివక్షతో విమర్శలు, ట్రోలింగ్ ఎదుర్కోవాల్సి వస్తోందని పేర్కొన్నారు. సమాజంలో ఇప్పటికీ మహిళల పట్ల ఉన్న పక్షపాత ధోరణి మారాల్సిన అవసరం ఉందన్నారు.

రాష్ట్రంలో ఇంకా టీనేజ్ వివాహాలు, టీనేజ్ మాతృత్వం కొనసాగుతుండటం ఆందోళనకరమని, ఆడపిల్లలకు పెళ్లి చేయడమే బాధ్యత పూర్తయిందనే భావన నుంచి తల్లిదండ్రులు బయటపడాలని సూచించారు. సమాజంలో మార్పు ఒక్క రోజులో రాదని, ఆడా మగా అందరూ కలిసి కృషి చేసినప్పుడే నిజమైన మహిళా సాధికారత సాధ్యమవుతుందని అన్నారు. ప్రస్తుత యువత సోషల్ మీడియా లైక్స్, ఫాలోవర్స్ కోసం కాకుండా తమ లక్ష్యాల సాధనపై దృష్టి పెట్టాలని సూచించిన కవిత, ఆత్మవిశ్వాసం, పట్టుదలే విజయానికి మూలమని చెప్పారు. మహిళలు ఒకసారి తమ లక్ష్యాన్ని నిర్ణయించుకుంటే వెనుదిరిగి చూడకుండా నిరంతరం శ్రమించాలని పిలుపునిచ్చారు.

మహిళలను ఉపాధి పొందేవారిగా మాత్రమే కాకుండా ఉపాధి కల్పించే పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు వెటా ఇండియా సంస్థ చేస్తున్న కృషి అభినందనీయమని కవిత కొనియాడారు. కార్యక్రమానికి పలు రాష్ట్రాల నుంచి మహిళలు హాజరై మహిళా సాధికారత, నాయకత్వం, ఆర్థిక స్వావలంబనపై చర్చించడం విశేషంగా నిలిచింది.

# తెలంగాణ రక్షణ సేనలో చేరిన బీజేపీ నేత వేణుమాధవ్

- కవిత సమక్షంలో పార్టీలో చేరిక..
- తెలంగాణ అస్తిత్వ పరిరక్షణకు యువత ముందుకు రావాలని పిలుపు

**కరపత్రం ప్రతినిధిబ్యూరో, జూన్ 24**

తెలంగాణ అస్తిత్వ పరిరక్షణ, అమరుల ఆశయాల సాధన కోసం తెలంగాణవాదులంతా ఏకతాటిపైకి రావాల్సిన అవసరం ఉందని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత అన్నారు. సంగారెడ్డి జిల్లా సదాశివపేటకు చెందిన బీజేపీ నాయకుడు నెమలికొండ వేణుమాధవ్ తన అనుచరులతో కలిసి బుధవారం తెలంగాణ రక్షణ సేనలో చేరారు. బంజారాహిల్స్‌లోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో కవిత పార్టీ కండువా కప్పి వేణుమాధవ్‌తో పాటు ఆయన అనుచరులను తెలంగాణ రక్షణ సేనలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆమె, తెలంగాణ పునర్నిర్మాణం కోసం యువత చైతన్యవంతంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అమరుల త్యాగాలు, ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర




అభివృద్ధి కోసం ప్రతి తెలంగాణవాది కృషి చేయాలని కోరారు. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో బీజేపీ వైఖరిపై ప్రజల్లో స్పష్టత వచ్చిందని, అందుకే వేణుమాధవ్ వంటి సీనియర్ నాయకులు ఆ పార్టీని వీడి తెలంగాణ రక్షణ సేనలో చేరుతున్నారని కవిత పేర్కొన్నారు. తెలంగాణ స్వాభిమానాన్ని కాపాడేందుకు ప్రజల మద్దతుతో ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా వేణుమాధవ్ మాట్లాడుతూ, తెలంగాణ ఏర్పడి 12 సంవత్సరాలు గడిచినా పాలకుల వైఫల్యాల కారణంగా రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతింటున్నాయని విమర్శించారు.



తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే శక్తులను ఎదుర్కోవాలంటే కవిత వంటి పోరాట స్ఫూర్తి కలిగిన నాయకత్వం అవసరమని అన్నారు. తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర అస్తిత్వ పరిరక్షణ కోసం ముందుకు సాగుతున్న ఉద్యమ వేదికగా మారిందని, రానున్న రోజుల్లో తెలంగాణ వాదులందరూ ఈ వేదికపై ఏకం కానున్నారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ బాలయ్య, సంగారెడ్డి ఇన్‌చార్జి దయాకర్ రెడ్డి, నాయకులు సయ్యద్ ఇస్మాయిల్, లోక రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల హక్కుల పరిరక్షణకు స్టూడెంట్స్ ఆర్‌టీఐ ఫోరం కృషి

- సమాచార హక్కుపై అవగాహన కల్పించడమే లక్ష్యం : కొండూరి రమేష్ చైతన్య

**కరపత్రం ప్రతినిధిబ్యూరో, జూన్ 24**

విద్యార్థులు, యువత మరియు సామాన్య ప్రజలకు సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పిస్తూ వారి హక్కుల సాధనకు కృషి చేయడమే లక్ష్యంగా స్టూడెంట్స్ రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్ట్ ఫోరం పనిచేస్తోందని ఆ సంస్థ వ్యవస్థాపకుడు కొండూరి రమేష్ చైతన్య తెలిపారు. తెలంగాణ పత్రిక -- విద్యార్థి శక్తి ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సమాజంలో జరుగుతున్న మార్పులు, ప్రభుత్వ పథకాలు, విద్యా అవకాశాలు, స్కాలర్‌షిప్‌లు, ఉపాధి




అవకాశాలు, విద్యార్థుల సమస్యలపై సరైన సమాచారం ప్రజలకు చేరవేయాలనే ఉద్దేశంతో సంస్థ సేవలందిస్తోందన్నారు. "సమాచారం ప్రతి పౌరుడి హక్కు – అభివృద్ధి ప్రతి ఒక్కరి లక్ష్యం" అనే నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల్లో చైతన్యం తీసుకురావడానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.

హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న సంస్థ వరంగల్, ఖమ్మం, నిజామాబాద్ ప్రాంతీయ విభాగాలతో పాటు జిల్లా, మండల స్థాయిల్లో కూడా కార్యకలాపాలు నిర్వహిస్తోందన్నారు. సమాచార హక్కు చట్టం--2005పై అవగాహన, ఆర్‌టీఐ దరఖాస్తుల తయారీ, అప్పీలు, విద్యా హక్కులు, ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు, హాస్టల్ సదుపాయాలపై విద్యార్థులకు మార్గదర్శనం అందిస్తున్నట్లు తెలిపారు. విద్యా వ్యవస్థలోని లోపాలు, అక్రమాలు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చట్టబద్ధంగా పోరాడటానికి సంస్థ కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా అంబేద్కర్ విద్యార్థి సంఘం అధ్యక్షుడు దుబ్బ రాము, పసుల శ్రీకాంత్, పున్నం రాజు, దొంతి శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ సభ విజయవంతానికి కృషి చేయాలి

- మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

**కరపత్రం ప్రతినిధి వరంగల్ జూన్ 24**

ఈ నెల 29న వరంగల్ తూర్పు నియోజకవర్గంలో నిర్వహించనున్న బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సభను విజయవంతం చేయాలని గ్రేటర్ వరంగల్ తొలి మేయర్,వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 36వ డివిజన్‌లో డివిజన్ బాధ్యులు షర్ఫుద్దీన్ అధ్యక్షతన బుధవారం నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా కేటీఆర్ హాజరుకానున్న ఎస్ఐఆర్ (సర్) అవగాహన సదస్సు,పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.జూన్ 25 నుంచి జూలై 24 వరకు నిర్వహించనున్న ఎస్ఐఆర్ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు,బీఎల్ఏలు చురుకుగా పాల్గొనాలని సూచించారు.నియోజకవర్గంలోని ప్రతి డివిజన్



నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు సభకు హాజరై పార్టీ సూచనలను తెలుసుకోవాలని కోరారు. 2002 సంవత్సరానికి ముందు ఓటరు జాబితాలో పేరు నమోదైన వారికి అదనపు ధ్రువీకరణ పత్రాలు అవసరం లేదని తెలిపారు.2002 తర్వాత ఓటరు హక్కు పొందిన వారు నిర్దేశించిన 17 రకాల ధ్రువీకరణ పత్రాలలో ఏదో ఒకటి సమర్పించి, సంబంధిత ఫారమ్‌ను పూరించి బీఎల్ఓ లేదా ఎమ్మార్వో కార్యాలయంలో అందజేయాలని సూచించారు.18 సంవత్సరాలు నిండిన యువతకు కొత్తగా



ఓటరు హక్కు కల్పించే బాధ్యతను కూడా పార్టీ కార్యకర్తలు తీసుకోవాలని నరేందర్ పిలుపునిచ్చారు.అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి తొలగించబడకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. మన ఓటు మన బాధ్యత అనే నినాదంతో ప్రతి బూత్ పరిధిలో ఓటర్ల వివరాలను పరిశీలిస్తూ,ప్రతి అర్హుడికి ఓటు హక్కు ఉండేలా కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ 36వ డివిజన్ ముఖ్య నాయకులు,బీఎల్ఏలు,యువజన నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉచిత సివిల్స్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

**కరపత్రం ప్రతినిధిబ్యూరో,జూన్ 24**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని తెలంగాణ షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధ్యయన కేంద్రం (స్టడీ సర్కిల్), బంజారాహిల్స్, హైదరాబాద్‌లో యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్ సి) సివిల్ సర్వీసెస్ ఆప్టిట్యూడ్ టెస్ట్ (సి ఎస్ ఏ టి) -- 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి నిర్వహించే ప్రిలిమినరీ పరీక్షకు ఉచిత శిక్షణ అందించనున్నట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ మరియు తెలంగాణ ఎస్సీ స్టడీ సర్కిల్ ఉమ్మడి వరంగల్ జిల్లా శాఖ చైర్‌పర్సన్ చాహత్ బాజ్‌పాయ్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ కలెక్టరేట్ లో బుధవారం కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడుతూ.. తెలంగాణలోని 33 జిల్లాలకు చెందిన నిరుద్యోగ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మరియు దివ్యాంగ అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీ ఉత్తీర్ణులై, కుటుంబ వార్షిక ఆదాయం రూ.3 లక్షలకు మించని అభ్యర్థులు మాత్రమే అర్హులని తెలిపారు. అభ్యర్థులు 19 జూన్ 2026 నుంచి 12 జూలై 2026 వరకు ఆన్‌లైన్‌లో మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని, ఇందుకోసం http://tsstudycircle.co.in వెబ్‌సైట్‌ను సందర్శించాలని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు 19 జూలై 2026న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రవేశ పరీక్షలో మెరిట్ సాధించిన అభ్యర్థులకు హైదరాబాద్‌లోని ఎస్సీ స్టడీ సర్కిల్‌లో ఉచిత వసతి, భోజన సదుపాయాలతో కూడిన సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్ష శిక్షణ అందించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి సంస్థ హనుమకొండ జిల్లా అధికారి బి. నిర్మల, తెలంగాణ ఎస్సీ స్టడీ సర్కిల్ ఉమ్మడి వరంగల్ జిల్లా గౌరవ సంచాలకులు డా. కె. జగన్ మోహన్, పర్యాటక అభివృద్ధి శాఖ జిల్లా అధికారి ఎం. శివాజీ, కనకరాజు, కవిత తదితరులు పాల్గొన్నారు.